క్లుప్తంగా

అయ్యప్ప స్వామి మహా పడిపూజలో విప్



పూజల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో పల్లగుట్టపై నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజలో ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు వేర్వేరుగా పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న షీటీం సభ్యురాలు సౌజన్య

జగిత్యాల: ఏదైనా ఆపద వచ్చినప్పుడు విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, వెంటనే షీటీంలకు గానీ, సఖీ సెంటర్‌కు గానీ ఫోన్ చేయాలని షీటీం సభ్యురాలు సౌజన్య అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు ఆత్మరక్షణకు ఎన్నో ఉన్నాయని, ప్రతీది నేర్చుకోవాలన్నారు. అనంతరం పలు పోటీలు నిర్వహించగా విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయి

మల్లాపూర్: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బైన ప్రశాంత్ అన్నారు. సీఎం కప్ జిల్లాస్థాయి గేమ్స్‌కి ఎంపికైన బొండ్ల ప్రవీణ్, ముత్యల నితిన్‌లను బుధవారం వీవీరావుపేటలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో పాటు సామాజిక స్పృహను యువత అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మచ్చర్ల దశరెడ్డి, కోడిమ్యాల రవి, తోట శ్రీనివాస్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కొట్టాల శ్రీనివాస్, కనుముల వెంకటేష్, సార్ల రాజేష్, బోగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

కోరుట్ల: తమ డిమాండ్ల సాధన కోసం 15 రోజులుగా కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను వెంటనే నెరవేర్చి సమ్మె విరమింప చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన ఎస్టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్ల సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి అన్నం మహేశ్, కథలాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కిరణ్, ఆడెపు రాజశేఖర్ పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం

మల్లాపూర్: మండలంలోని సంగెం–శ్రీరాంపూర్‌లో బుధవారం అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశంలో కుల వ్యవస్థకు కారణమైన మనుస్మృతిని దహనం చేసి మానవ హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ నాయకులు జంగం దినేష్, బబ్బూరి రాజేందర్, జిన్నా లవన్, సుధాకర్, మహేష్, హరీష్, సాయిందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, 'జువ్వాడి' కరచాలనం



ఇబ్రహీంపట్నం: కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ కోరుట్ల ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు బుధవారం క్రిస్మస్ వేడుకల్లో ఎదురుపడ్డారు. ఓ చర్చిలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతుండగా.. నర్సింగరావు వచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడినంత సేపు నిల్చున్నారు. అనంతరం ఎమ్మెల్యే వెళ్తుండగా కరచాలనం చేసుకున్నారు.



కోరుట్లలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



కథలాపూర్: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు, క్రైస్తవులు



రాయికల్: కుమ్మరిపల్లిలో క్రిస్మస్ వేడుకల్లో మహిళలు, చిన్నారులు



జగిత్యాలలో చిన్నారుల ఆటాపాట



లక్ష్మీపూర్ చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఫాదర్, చిన్నారులు



రేచపల్లిలో కిస్మస్ సంబరాలు



మల్లాపూర్‌లో..



వెల్గటూర్: కేకు కట్ చేస్తున్న పాస్టర్,చిన్నారులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జగిత్యాలరూరల్/కోరుట్ల/ధర్మపురి/రాయికల్/కథలాపూర్/మెట్‌పల్లి/మల్లాపూర్/వెల్గటూర్/ఇబ్రహీంపట్నం/మల్యాల/సారంగాపూర్: కిస్మస్ వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రం,పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు వేడుకలకు హాజరై క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఇబ్రహీంపట్నం: మిచ్చమ్మ ఆశ్రమంలో కిస్మస్ సంబరాలు



జగిత్యాలలో గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు

ఘనంగా వాజ్‌పేయ్ జయంతి

కోరుట్ల/ధర్మపురి/మెట్‌పల్లి/రాయికల్/కథలాపూర్/సారంగాపూర్/మల్యాల: దివంగత మాజీ ప్రధాని అట్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో వాజ్‌పేయ్ విగ్రహాలు, చిత్రపటాలకు బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలు చోట్ల కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ, మండలాల అధ్యక్షులు, యువమోర్చా, కిసాన్‌మోర్చా నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కోరుట్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు



మైతాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



ధర్మపురిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



మెట్‌పల్లి: పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ పైపులైన్‌కు కొన్ని రోజుల క్రితం లీకేజీలు ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ప్రతి రోజూ భారీగా నీరు వృథాగా పోతుంది. ఈ నీరు రోడ్డుపైకి వచ్చి చేరుతుండడంతో వాహనదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకపోయినా వారు పట్టించుకోవడం లేదని, వెంటనే మరమ్మతు చేయించాలని స్థానికులు కోరారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
మోహన్, మున్సిపల్ కమిషనర్, మెట్‌పల్లి సెల్ నంబర్: 9866577636

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండలంలోని పలు చర్చిల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు, రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మాది పేదల ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వెంకట్, సుగుణాకర్‌రావు, జీవన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఈఈగా ప్రసాద్

జగిత్యాల: జిల్లా గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా కామారెడ్డిలో పనిచేస్తున్న డీఈ వాసం ప్రసాద్ పదోన్నతిపై జగిత్యాలకు వచ్చారు. ఇక్కడి డీఈ రాజేశ్వర్ పెద్దపల్లికి ఈఈగా పదోన్నతిపై వెళ్లారు.

యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా భగవాన్

వెల్గటూర్: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎండపల్లి మండలం అంబరిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబూరావు యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భగవాన్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల అభ్యున్నతికి పాటుపడతానని, తనకు ఈ అవకాశం కల్పించిన యాదవ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పౌర, మానవ హక్కుల సంస్థ మండల ఇన్‌చార్జిగా మహేశ్

కథలాపూర్: మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన చెట్లపల్లి మహేశ్‌ను పౌర, మానవ హక్కుల సంస్థ మండల ఇన్‌చార్జి నియమిస్తూ ఆ సంస్థ జిల్లా కార్యదర్శి తాలుకా మల్లేశ్ బుధవారం ఉత్తర్వులు అందించారు. ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలని, అవినీతి రహిత సమాజం నిర్మించడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా ప్రతినిధులకు మహేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడిగా రమేశ్

ఇబ్రహీంపట్నం: మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన కమటం రమేశ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ బుధవారం నియామకపు పత్రాన్ని రమేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షుడు ఓడేటి శ్రీహరి, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్దన్, సంఘం జిల్లా కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్, సంఘం సభ్యులు నేరెళ్ల దేవేందర్, పెంట లింబాద్రి, పోశెట్టి, ఆకుల శ్రీనివాస్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంగా ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల!



బోర్డు వద్ద సినీ కళాకారులు, తరలివచ్చిన అభిమానులు

జగిత్యాల: 'ఒక్క నిమిషం.. ఈ చిత్రంలోని భవనాన్ని మరోసారి గమనించండి.. అచ్చం జిల్లాకేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలగా ఉంది కదా.. అవును అది ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలే.. మరి బోర్డేంటి తహసీల్దార్ కార్యాలయమని ఉంది అనుకుంటున్నారా..!! మీరు చూసింది నిజమే.. కానీ.. ఓ సినిమా షూటింగ్ నిమిత్తం ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలకు తహసీల్దార్ కార్యాలయమని బోర్డు రాశారు. జగిత్యాలకు చెందిన డైరెక్టర్ రాజ్‌నరేంద్ర నిర్మాతగా పర్యావరణం నేపథ్యంలో సినిమా షూటింగ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల బోర్డుకు తహసీల్దార్ కార్యాలయమని రాశారు. షూటింగ్ నిమిత్తం కళాకారులు తరలిరావడంతో అక్కడ జన సందడి ఏర్పడింది. ఇదంతా ఒక్క రోజు షూటింగ్ నిమిత్తమేనని కళాశాల అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



జగిత్యాలటౌన్: రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు పట్టణంలోని జ్యోతి ఐటీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు మణిదీపిక, మైత్రి, కీర్తన, శరణ్య, హిమబిందు, జాగృతి, హంసిని,అద్నాన్ రహీం, శ్రీనిధి, సంజన, మహేందర్, జయంత్, వేదాంత్, అలి, రిశ్వంత్, వినీత, హర్షిణిలు వివిధ విభాగాల్లో ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు బుధవారం అభినందించారు.

ఖోఖో పోటీలకు భూషణ్‌రావుపేట విద్యార్థులు

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట జెడ్పీ హైస్కూల్‌కు చెందిన లాస్య, వర్షిణి, శ్రీనిధి అనే విద్యార్థినులు రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ నవీన్ బుధవారం తెలిపారు. జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటి ఎంపికయ్యారని, వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను హెచ్‌ఎం రాజయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

పదిహేను రోజులు నీళ్లు విడుదల చేయాలి

కోరుట్ల రూరల్: ఎస్సారెస్పీ కాలువ నీళ్లు ఆన్‌ఆఫ్ పద్ధతిలో కాకుండా మొదటి పదిహేను రోజులు నిరంతరం విడుదల చేయాలని సోషల్ ఆర్గనైజేషన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఒజ్జల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నర్సాగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.15 రోజుల పాటు నిరంతరం నీళ్లిస్తే రైతులు వరి నాట్లు వేసుకునేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.15 రోజుల తర్వాత ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇచ్చినా వరికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థ పునరుద్ధరణపై హర్షం



జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యోగులు

జగిత్యాలటౌన్: వీఆర్‌ఏ, వీఆర్‌వో వ్యవస్థను పునరుద్ధరణపై రెవెన్యూ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు వకీల్‌య డిప్యూటీ తహసీల్దార్ గంద్ర రాజేందర్ రావు, శశిధర్, సుదర్శన్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

శుద్ధజల ప్లాంట్ ప్రారంభం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం శుద్ధజల ప్లాంట్‌ను ప్రారంభించారు. గ్రామానికి చెందిన పొన్నం రమేశ్ గౌడ్ ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటు ధరలో శుద్ధజలం అందించాలని కోరారు. ఆయన వెంట విండో చైర్మన్ పొల్సాని నవీన్‌రావు, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు చెర్పూరి సుభాష్, రంగు లక్ష్మణ్, మంజుల, గుడిసె జితేందర్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు



ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల: పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల ప్రహరీ నిర్మాణానికి బీఆర్‌ఎస్ రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి నిధులు రూ. 2 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు మంజూరు పత్రాలను పాఠశాల నిర్వాహకులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అందరికి కావాల్సింది గొప్ప మనసు

ఇబ్రహీంపట్నం: అందరికి కావాల్సింది గొప్ప మనసు అని, ఈర్ష లేకుండా అందరు కుల,మత భేదాలు లేకుండా కలిసి మెలిసి ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఇమ్మానుయేల్ ప్రార్థన మందిరంలో క్రైస్తవులను కలిసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్ బలిపీఠం, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



గణపతి హోమం

కరీంనగర్ కల్చరల్: భగత్‌నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. మధ్యాహ్నం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. గురువారం మండల పూజ నిర్వహిస్తున్నట్లు ఈవో కాంతరెడ్డి తెలిపారు.